**విలేకరులు కావలెను**

**పవర్** జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్

90004 88885



Dr.PRK

# పవర్

పోరాడితే పోయిదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప



**రామకృష్ణ హాస్పిటల్స్**

పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి, మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు.

నిరుపేదలకు ఉచిత వైద్యం



**రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్**

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ

సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 319 | బుధవారం 19 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4


## అర్జున అవార్డు గ్రహీతలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

- అర్జున అవార్డులకు ఎంపికైన తెలంగాణ క్రీడాకారులకు ముఖ్యమంత్రి అభినందనలు
- షట్లర్ గాయత్రి, షూటర్ ధనుష్‌లను ప్రశంసించిన రేవంత్ రెడ్డి
- వీరిద్దరూ తెలంగాణకు, దేశానికి గర్వకారణమని వ్యాఖ్య జాతీయ క్రీడా పురస్కారాల విజేతలందరికీ శుభాకాంక్షలు
- భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష



**హైదరాబాద్, పవర్ న్యూస్**

ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డులకు ఎంపికైన తెలంగాణ క్రీడాకారులు, షట్లర్ పుల్లెల గాయత్రి గోపీచంద్, షూటర్ ధనుష్ శ్రీకాంత్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. క్రీడా రంగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన వీరిద్దరూ తెలంగాణతో పాటు దేశానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు."క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభతో అర్జున అవార్డులకు ఎంపికైన గాయత్రి, ధనుష్ తెలంగాణకు గర్వకారణం" అని ముఖ్యమంత్రి

మిగతా 2లో





# ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది

- మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ
- ఓటర్ల జాబితా నుంచి భారీగా ఓట్లు తొలగించారని ఆరోపణ
- సుమారు 73 లక్షల ఓట్లు తొలగించారన్న మహేశ్ కుమార్ గౌడ్
- బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని విమర్శ
- ఈసీని కేంద్రం పాకెట్ సంస్థగా మార్చిందంటూ వ్యాఖ్య




**హైదరాబాద్, పవర్ న్యూస్**

తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణారహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నగరంలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించలేదని, ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ వల్ల పేదలు, వలస కార్మికులే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం ఆచరణ సాధ్యం కాదని, పాత రికార్డులను సాకుగా చూపుతూ పౌరుల ఓటు హక్కును నిరాకరించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఎలాంటి పక్కా కారణాలు లేకుండా సుమారు 73 లక్షల ఓట్లను తొలగించారని, మరో 92 లక్షల ఓట్లను అనుమానిత జాబితాలో చేర్చారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల మార్పుల వల్ల తలెత్తిన సాంకేతిక సమస్యలు ఈ గందరగోళానికి కారణమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీల తరహాలోనే ఎన్నికల సంఘాన్ని కూడా తన 'పాకెట్ సంస్థ'గా మార్చుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

### రైతులపై బీఆర్ఎస్ దొంగ ప్రేమ..

## మేం చేసి చూపించాం

- తుమ్మల నాగేశ్వరరావు
- రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్న మంత్రి తుమ్మల
- గతంలో విడతలవారీగా చెల్లించి రైతులపై రూ.2,630 కోట్ల వడ్డీ భారం మోపారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విడతలో రూ.20,617 కోట్లు మాఫీ చేసిందని వెల్లడి



**హైదరాబాద్, పవర్ న్యూస్**

కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ ప్రక్రియ అత్యంత పేలవంగా సాగిందని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఆయన గణాంకాలతో సహా వివరించారు. 2014లో మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చినప్పటికీ, లక్ష రూపాయల

మిగతా 2లో

## జహీరాబాద్ స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి..



- రూ. 15 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం : శ్రీధర్ బాబు
- నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న శ్రీధర్ బాబు
- కాన్ఫరెన్స్‌ను నిర్వహించిన నిర్మలా సీతారామన్, పీయూష్ గోయెల్
- స్మార్ట్ సిటీ పనులను 2028 నాటికి పూర్తి చేస్తామన్న శ్రీధర్ బాబు

**హైదరాబాద్, పవర్ న్యూస్**

తెలంగాణ పారిశ్రామిక రంగానికి జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఒక కొత్త ఊపునివ్వనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ స్మార్ట్ సిటీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. 3,245 ఎకరాల భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఈ స్మార్ట్ సిటీ ద్వారా సుమారు రూ. 15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య-పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్‌లు సంయుక్తంగా నిర్వహించిన 'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్' వీడియో కాన్ఫరెన్స్‌లో

మిగతా 2లో

### స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా అంటరానితనాన్ని

# పెంచిపోషిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**






**హన్మకొండ / పవర్ దినపత్రిక:**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తయినా అంటరానితనం, కుల వివక్ష కొనసాగడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.హన్మకొండలోని అంబేద్కర్ సెంటర్‌లో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఆరూరి సాంబయ్య గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున ఖర్గే గారికి జరిగిన అవమానాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామారెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా కుల వివక్ష, అంటరానితనం కొనసాగడం అత్యంత బాధాకరమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం అందించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కుల వివక్షకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు పాల్గొన్న కార్యక్రమంలో ఆయన పట్ల వివక్ష చూపుతూ వేదికను పసుపు నీటితో శుద్ధి చేశారనే ఘటనను డాక్టర్ రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఇలాంటి కుల వివక్షకు, అంటరానితనానికి ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు అంటరానితనాన్ని, కుల వివక్షను పెంచిపోషిస్తున్నాయని డాక్టర్ రామకృష్ణ విమర్శించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల వివక్షకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బందల భద్రయ్య, దబ్బేట రమేష్, శ్వేత, నత్తి కొర్నెల్, వినయ్, నరేష్, రణ్‌ధీర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు అంకితమైన ధీరవనిత -- మంత్రి కొండా సురేఖ గారికి 'పవర్ దినపత్రిక' ద్వారా జన్మదిన శుభాకాంక్షలు

**వరంగల్ - పవర్ ప్రత్యేక కథనం:** తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, నిరంతరం ప్రజాక్షేమం కోసం పరితపించే అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి వర్యులు గౌరవనీయ కొండా సురేఖ గారు ఆగస్టు 19న తన జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. వరంగల్ మట్టి నుంచి ఎదిగి, నేడు రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగిన ఆమె ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం.



**ప్రజాసేవలో కొండా సురేఖ గారి ముఖ్య భూమిక:**

నిరంతర ప్రజా అందుబాటు: కొండా సురేఖ గారు ఎల్లప్పుడూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సామాన్య ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు.

**మహిళా సాధికారత:** రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం కోసం, వారి హక్కుల కోసం ఆమె ఎల్లప్పుడూ గళం విప్పారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, మహిళల ఆర్థిక వృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారు.

**పర్యావరణ పరిరక్షణ:** అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడానికి, అడవుల సంరక్షణకు మరియు వన్యప్రాణుల రక్షణకు ఆమె ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

**దేవాదాయ శాఖలో సంస్కరణలు:** పురాతన దేవాలయాల అభివృద్ధికి, ధూప దీప నైవేద్యాల పథకం విస్తరణకు మరియు భక్తులకు మెరుగైన వసతులు కల్పించడానికి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

**నిరుపేదలకు అండగా:** విద్య, వైద్య రంగాల్లో పేద ప్రజలకు సాయం చేయడంలో ఆమె ఎప్పుడూ ముందుంటారు. నిరుపేద విద్యార్థుల చదువుల కోసం, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి సీఎం సహాయ నిధి ద్వారా సాయం అందేలా కృషి చేస్తున్నారు.

నాయకత్వానికి, నిబద్ధతకు నిలువెత్తు రూపమైన కొండా సురేఖ గారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, 'పవర్ దినపత్రిక' తరపున వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!

**- ఇర్సడ్ల వంశీకృష్ణ**
**రిపోర్టర్, పవర్ దినపత్రిక.**

# జహీరాబాద్ స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి..

మొదటి పేజీ తరువాయి

మంత్రి శ్రీధర్‌బాబు సచివాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నింటినీ 2028 మార్చి నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో జరుగుతున్న ఈ పనులను గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామని వివరించారు.

ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో తెలంగాణ ప్రభుత్వ వాటా 51 శాతం ఉండగా, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇదే క్రమంలో, 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) కింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణకు కేటాయించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు కోరారు.

# కాకతీయ వైద్య కళాశాలలో ఘనంగా మెగా ప్లాంటేషన్ వన మహోత్సవం






## - విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే నాయిని

**కాకతీయ మెడికల్ కళాశాల, వరంగల్ / పవర్ దినపత్రిక:** వరంగల్ కాకతీయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో, కళాశాల యాజమాన్యం సహకారంతో కళాశాల ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి శ్రీధర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, అటవీ శాఖ అధికారులు, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, ప్రొఫెసర్లు, సీనియర్ వైద్యులు, పూర్వ విద్యార్థులు మరియు వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల ప్రాంగణంలో వెయ్యికి పైగా మొక్కలను నాటారు.

**మొక్కలను దత్తత తీసుకోవాలి -- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే భావనతో మొక్కలను కాపాడితే అవే మనలను కాపాడతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలని సూచించారు. వైద్య విద్యార్థులు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని, దానికి క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కళాశాలలో ఐదేళ్లు చదువు పూర్తి చేసే సమయానికి, వారు దత్తత తీసుకున్న మొక్క కూడా ఐదేళ్ల పాటు పెరిగి పెద్దదిగా మారేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడంతో పాటు అనేక వ్యాధులను నివారించేందుకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉచితంగా పెద్ద సంఖ్యలో మొక్కలను అందించి సహకరించిన అటవీ శాఖ అధికారులకు, ముఖ్యంగా ముకుందరెడ్డి, పుల్లశెట్టి, లక్ష్మారెడ్డి తదితరులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

**పూర్వ విద్యార్థుల అనుబంధం అభినందనీయం -- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి:**

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, కాకతీయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కళాశాలతో ఇంత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. నగరంలో భవిష్యత్తులో బహిరంగ ప్రదేశాలు తగ్గిపోయే పరిస్థితుల్లో ఈ కళాశాల ప్రాంగణం నగరానికి కీలకమైన గ్రీన్ లంగ్ స్పేస్‌గా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించి బతికించడం అంతకంటే ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం నాటిన మొక్కలను కనీసం వచ్చే ఏడాది వరకు జాగ్రత్తగా సంరక్షిస్తే వాటి మనుగడ శాతం గణనీయంగా పెరుగుతుందని, మొక్కలకు నీరందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి శ్రీధర్ మాట్లాడుతూ, కళాశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని చాటుకునేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని, సహకరించిన అటవీ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసంస్థల్లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని వక్తలు పిలుపునిచ్చారు.

## రైతులపై బీఆర్ఎస్ దొంగ ప్రేమ..

# మేం చేసి చూపించాం

మొదటి పేజీ తరువాయి

రుణమాఫీని బీఆర్ఎస్ ప్రభుత్వంఒకేసారి అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. నాలుగేళ్ల పాటు విడతల వారీగా నిధులు విడుదల చేయడంతో రైతులపై అదనంగా రూ. 2,630 కోట్ల వడ్డీ భారం పడిందని తెలిపారు. ఇక 2018లో మళ్లీ లక్ష రూపాయల రుణమాఫీ హామీ ఇచ్చి, కేవలం సగం మంది రైతులకే వర్తింపజేసి, మిగిలిన రూ. 8,379 కోట్ల బకాయిలను పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు. పదేళ్ల పాటు రైతులను నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు వారిపై కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి పంట కాలంలోనే ఏకకాలంలో రూ. 20,617 కోట్ల రుణాలను మాఫీ చేసిందని తుమ్మల వెల్లడించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 25,35,964 మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న పంట రుణాలను అత్యంత పారదర్శకంగా మాఫీ చేయడం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందని వివరించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకే పంట రుణ బకాయిలు అత్యంత తక్కువగా ఉన్నాయని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన నివేదిక ధ్రువీకరించిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

## అర్జున అవార్డు గ్రహీతలకు

# సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. వీరితో పాటు 2025 సంవత్సరానికి గాను జాతీయ క్రీడా పురస్కారాలు గెలుచుకున్న విజేతలందరికీ ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు.క్రీడా రంగంలో వారు చూపిన పట్టుదల, నిబద్ధత, కఠోర శ్రమ యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించి, మరెన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# భద్రకాళి బండ్‌పై సందర్శకుల సౌకర్యార్థం ఎలక్ట్రిక్ వెహికిల్ ప్రారంభం





## - ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ / పవర్ దినపత్రిక:

వరంగల్ నగరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానం పరిధిలో భద్రకాళి చెరువు సుందరీకరణలో భాగంగా నిర్మించిన బండ్‌పై సందర్శకుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికిల్‌ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, కమిషనర్ శ్రీ వెంకన్న, కుడా అధికారులు మంగళవారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కుడా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, భద్రకాళి చెరువు సుందరీకరణ పనులతో వరంగల్ నగరానికి మరింత శోభ చేకూరిందని తెలిపారు. భక్తులు, పర్యాటకులు ప్రశాంతమైన వాతావరణంలో బండ్‌పై విహరిస్తూ ప్రకృతి అందాలను వీక్షించేలా అన్ని మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు మరియు దూరం నడవలేని వారు బండ్‌ను సులభంగా తిలకించేందుకు ఈ ఎలక్ట్రిక్ వెహికిల్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భద్రకాళి బండ్ పరిసరాలను ఆధ్యాత్మికతతో పాటు ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం, కుడా, ఇతర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. బండ్‌పై పచ్చదనం, వాకింగ్ ట్రాక్‌లు మరియు పర్యాటకులకు అనుకూలమైన వసతులను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కుడా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.







# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు

వరంగల్ / పవర్ దినపత్రిక:

తెలంగాణ ప్రాంత బహుజన సామాజిక వర్గాల విముక్తి కొరకు పోరాడిన యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376వ జయంతి వేడుకలను మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద దేవి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# పరకాల అభివృద్ధిని ఓర్చుకోలేక ధర్మారెడ్డి విమర్శలు -- నోరు జాగ్రత్తగా పెట్టుకోండి

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



పరకాల, ఆగస్టు 17:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి గారు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేక మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శలు చేస్తున్నారని అన్నారు. పరకాల నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఇళ్లు, అంతర్గత రోడ్లు, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర అంశాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ 24 గంటలు అందుబాటులో ఉండే నాయకుడిగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, 33 జిల్లాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. దళిత అధికారులు, దళిత నాయకులు, దళిత వర్గాలు, బడుగు బలహీన వర్గాలను చిన్నచూపు చూసిన చరిత్ర ధర్మారెడ్డిదని డాక్టర్ రామకృష్ణ విమర్శించారు. గతంలో కాంట్రాక్టుల పేరుతో పరకాల అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఉన్నాయని, బినామీ పేర్లతో కాంట్రాక్టులు చేసుకున్నారనే ఆరోపణలు కూడా ప్రజల్లో ఉన్నాయని అన్నారు. దళితులు, బడుగు బలహీన వర్గాలను గౌరవిస్తూ వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, కులమతాలకు అతీతంగా పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు.

ప్రతిపక్ష నాయకుడిగా పరకాల అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. సీఎం, ఎమ్మెల్యేలపై వ్యక్తిగత విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు చూస్తూ ఊరుకోబోరని డాక్టర్ రామకృష్ణ హెచ్చరించారు.

పరకాల అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక విమర్శలు చేయడం మానుకోవాలని, ధర్మారెడ్డి నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. పరకాల అభివృద్ధికి నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు చేస్తే స్వాగతిస్తామని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యక్తిగత విమర్శలు చేస్తే మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల వివరాలు అందించాలని సమాచార హక్కు చట్టం ద్వారా సీఐకి వినతి అందజేసిన హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం



ఆత్మకూరు / పవర్ దినపత్రిక:

తెలంగాణ రాష్ట్రం కోసం 1969 తొలి దశ మరియు 2001 మలిదశ ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమకారుల పూర్తి వివరాలను అందించాలని కోరుతూ ఉమ్మడి ఆత్మకూర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆర్టీఐ (సమాచార హక్కు చట్టం) దరఖాస్తు అందజేశారు. ఈ మేరకు ఆత్మకూరు సీఐ సంతోష్‌కు వినతి పత్రం సమర్పించారు.

తొలి దశ (1969) మరియు మలిదశ (2001) ఉద్యమ కాలంలో పోలీస్ స్టేషన్‌లో బైండోవర్ అయినవారు, ఎఫ్ఐఆర్ కేసులు నమోదైనవారు మరియు జైలుకు వెళ్లిన ఉద్యమకారుల వివరాలను పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం పరిశీలించి గ్రామాల వారీగా అందించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎండీ బాబు మియా, చిరుదామెర మండల అధ్యక్షులు పోలెపాక ఆరోగ్యం, గ్రామ కమిటీ అధ్యక్షులు భాషబోయిన సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# BJP and RSS Continue to Promote Untouchability Even 80 Years After Independence

## Dr. Perumandla Ramakrishna





**Hanamkonda:** Congress senior leader and Chairman of Ramakrishna Charitable Trust, Dr. Perumandla Ramakrishna, said it is deeply painful that untouchability and caste discrimination continue even after 80 years of India's independence.A protest programme was held at Ambedkar Centre in Hanamkonda under the leadership of District SC Cell Chairman Aruri Sambayya, condemning the alleged insult to Congress national president and MP Mallikarjun Kharge. District Congress Party President Inugala Venkatram Reddy attended the programme as the chief guest.Speaking on the occasion, Dr. Perumandla Ramakrishna said it was extremely unfortunate that caste discrimination and untouchability continue even decades after the country gained independence. He said that practising caste discrimination is shameful and goes against the spirit of the Constitution, which was framed under the leadership of Dr. B.R. Ambedkar with the ideals of equality and social justice.Dr. Ramakrishna strongly condemned the alleged incident in which the stage was purified with turmeric water after Congress national president Mallikarjun Kharge participated in a programme. He said there is no place for such caste discrimination and untouchability in a democratic India.Dr. Ramakrishna criticised the BJP and RSS, alleging that they are promoting and perpetuating untouchability and caste discrimination. He said everyone has a responsibility to uphold constitutional values and ensure equal dignity and respect for every individual in society.Dr. Perumandla Ramakrishna demanded that strict action be taken against those who practise caste discrimination and urged the Central and State Governments to take effective measures to completely eradicate untouchability from society.SC Cell state leaders Bandala Bhadrayya, Dabbeta Ramesh, Shwetha, Nathi Cornell, Vinay, Naresh, Randheer, Anitha and others participated in the programme.

# మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

## – స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్‌పూర్ / పవర్ దినపత్రిక:** మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, పేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మత సమరసత్వానికి, లౌకికవాదానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన 100 మంది లబ్ధిదారులకు పూర్తి సబ్సిడీతో మంజూరైన కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి పథకం కింద మైనారిటీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని శిక్షణ ఇచ్చి 100 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అందులో భాగంగా ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే 100 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మైనారిటీ మహిళలు పూర్తి సబ్సిడీతో అందిస్తున్న ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. రాబోయే రోజుల్లో పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కూడా మీకే వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. విదేశాలకు వెళ్లి చదువుకునే మైనారిటీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లు అందిస్తుందని తెలిపారు. పేద మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతీ నియోజకవర్గానికి ఒక మైనారిటీ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల్లో ఆధునిక వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నిరుద్యోగ మైనారిటీ యువతకు ఉపాధి కల్పించేందుకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 50 వేల వరకు 100 శాతం సబ్సిడీతో రుణాలు మరియు లక్ష రూపాయల నుండి 5 లక్షల వరకు బ్యాంక్ లి?కేజీ ద్వారా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను మైనారిటీ మహిళలు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బల్క్ ల్యాండ్ సర్వే పనులను వేగవంతం చేయాలి

## -- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి / పవర్ దినపత్రిక:** బల్క్ ల్యాండ్ సర్వే పనులను వేగవంతం చేసి, అర్హులైన రైతులకున్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రా?ల్ శర్మతో కలిసి బల్క్ ల్యాండ్ సర్వే నంబర్ల సర్వే, భూముల రీ-సర్వే, సాదాబైనామా అంశాలపై భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ రెవెన్యూ అధికారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించి సర్వే, సర్వే పూర్తి అయిన భూముల నివేదికల ప్రగతిని మండలాల వారీగా తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, భూసేకరణకు సంబంధించిన వివరాలపై సమగ్ర నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. బల్క్ ల్యాండ్ సర్వే ప్రక్రియను పూర్తి చేసి, భూముల స్థితిగతులు, హద్దులు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. సర్వే పనులను పూర్తి చేసి నివేదికలు అందించిన సర్వేయర్లకు వేతనాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అర్హులైన రైతులకు నిబంధనల మేరకు పట్టాలు అందించడం మన జీవితంలో అత్యంత పెద్ద సంతృప్తిని కలిగించే అంశమని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలు అందేలా అధికారులు పనిచేయాలని కోరారు. బల్క్ ల్యాండ్ సర్వే పనుల పూర్తికి అదనపు కలెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. మండలాల వారీగా సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు అర్హులైన రైతులకు పట్టాలు జారీ చేసేందుకు చేపట్టిన సర్వే ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డీవో హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, భూపాలపల్లి డివిజన్ మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

